

ఆంజనేయశాస్త్రి

అప్పుడే వచ్చింది స్టేషనులోకి రైలు. పల్లెటూరవటంచేత స్టేషను చాలా చిన్నది. అయినప్పటికీ యింజను 'దాహం తీర్చుకొనే మకాము' అవటంచేత ఆస్టేషనులో రైలు పదినిముషా లాగుతుంది. స్టేషనుకి వెనకాలే, కొంచెం ఎడమప్రక్కగా వుంటుంది స్టేషను మాస్టరు 'వసారాకొంప'—హాతంచేసిన గొడ్డుకున్నట్టు ఆగీతలూ అవీని. 'ప్లాటుఫారం' చిన్నదౌటంచేత యింజను, యింజనుపక్కని ఒకటి రెండు పెట్టెలు, చిట్టచివరి ఒకటిరెండు పెట్టెలు ప్లాటుఫారంబైటనే వుండిపోతాయి. అంచేత జనం తొక్కిడి ఎక్కనూ, దిగనూ మధ్య పెట్టెల్లోనే వుంటుందిగాని, మిగతావాటిల్లో ఉండదు. ఈసంగతి తెలిసినవాళ్లు సాధారణంగా, విశాలంగా వుంటుందని చివరి పెట్టెలోనే ఎక్కుతారు.

గోపాలం కూర్చుంది చిట్టచివరి పెట్టెలో. ఏంతోచక యథాలాపంగా రైల్లోంచి బయటికి చూస్తున్నాడు. అప్పుడే కాట్లు వెయ్యబోయిన ఆవేలూ, మధ్యమధ్య గట్లమీద ఆకుంగలిదుబ్బులూ, దూరంగా ఆకాశంమీద కాపిని తెల్లని మబ్బుతునకలు మాత్రం కనిపిస్తున్నాయి. గోపాలంకళ్లు అప్రయత్నంగా స్టేషనుమాస్టరుఇంటివేపుకి మళ్లాయి. అతనికి ఉలిక్కిపడ్డట్టయింది. ఆయింటి కిటికీలోంచి ఒక స్త్రీమూర్తి చూస్తోంది రైలుకేసి. కిటికీ చిన్నదౌటంచేత ఒక్క మొహం మాత్రం కనిపిస్తోంది. కొంచెం తలెత్తినప్పుడు మాత్రమే 'నూనసాయక కంఖర' చివరి అలేఖకంఠం మెరమెరలాడుతోంది. మొహం నిర్మలంగా తాజా హేమచ్ఛాయ లీనుతోంది, 'ఫేస్ పౌడరు పూత'గాని, 'క్రీం మెత్తుకో'గాని ఏంతోపోవడంచేత. తాలమొహంతో లేత తమలపాకులకంటే కూడా మృదులంగా వున్నట్టున్నా యనున్ని చెక్కిళ్లు. పెదిమెల ఎర్రదనం విస్పష్టంగా కనిపిస్తోంది. రెండువేపులా చుక్కల్లాంటి స్త్రీలని పెట్టుకునికూడ. తనివితీరక, రెక్కలు చాచుకు చూస్తున్నట్టుందా సంపెంగిలాంటి పొడవైన నాసిక. మిలమిలలాడుతున్న ఆకాశల్లాంటి కళ్లల్లో చంచలత్వంమాత్రం లేదు. కనిబొమ్మలు కొట్టొచ్చినట్టు కనబడుతున్నాయి. నున్నటి విశాలమైన ఫాలాన్ని తుమ్మెదరెక్కల్లాంటి ముంగురులు ముద్దెట్టుకుంటున్నట్టున్నాయి. నెత్తిమీది ఆకులాభిరంగుపన్న నిలువ వింతఅందాన్ని చేకూరుస్తోంది. జుట్టుచాట్నుంచి లోలకులు మబ్బుచాట్నుంచి మెరపుల్లాగ తొంగిచూస్తున్నాయి. మెళ్లో ఆ వక్కహారమూ చంద్రుడిచుట్టూ నక్షత్రాల్ని కూర్చినట్టుంది. ఏళ్లెన్నుంటాయో స్పష్టంగా తెలీటం లేదు, మనిషి పొంతం కనిపించకపోవటంచేత.

అతని కళ్లలాగే చూస్తున్నా యాకిటికీకేసి. అతను దృష్టి మరల్చదలచుకో లేదు. తలచినా మరలవేమో! ఆ అమ్మాయీ ఆపెట్టెకేసే చూస్తోంది. ఎందుకలా చూస్తోందో వూహించలేకపోయా డతను. ఆపెట్టెలో వుందల్లా యిద్దరు. వెనక స్టేషనులో అతనితోనే ఎక్కిన సిద్దీలాంటి ముసలిసాహేబు. అతనికేసి చూట్టాని కాట్టే సబబు కనిపించలేదు. రెండో మనుడు గోపాలం. ఇహ అతనికేనా? ఏమో? అతనికే ఆట్టే నమ్మకం లేకపోయింది. అయితే, ఆ అమ్మాయి దృష్టి మరల్చకపోవటం తనకేసే చూస్తున్నట్టు నిశ్చయించుకోవాలిసొచ్చింది

గోపాలం. ఆమాట అనుకునేటప్పటికల్లా అతని కేసి ధన్యత పొందినట్టయింది. కాని ఒళ్లుమాత్రం పులకరించలేదు. అతని కేమేమో ఆలోచనలు పోయాయి.

'మొయ్యో' మనే రైలుకూత అతన్ని భావనిద్రల్లోంచి లేపింది. ఆపిల్ల ఉలిక్కిపడ్డట్టు వెనక్కి తిరిగింది. గోపాలం చూస్తే ప్లాటుఫారమ్మీద పచ్చజెండా చూపిస్తున్న స్టేషనుమాస్టరువేపుకి మరలింది. రైలు కదిలింది. చూపానినంతవరకూ గోపాలం స్టేషనుమాస్టరుకేసి చూస్తూనేవున్నాడు.

బందరు హిందూకాలేజిలో బి. ఏ. సీనియరు చదువుతున్నాడు గోపాలం. ఇరవైఏళ్లుంటాయి. పచ్చగా, బక్కపల్చగా వుంటాడు. కొంచెం పొడవరికూడాను. క్రాపింగుకాని, జుంపాలు కాని పెంచకపోవటంచేత సహజస్వరూపాని కేం న్యూనత రాలేదు. నూనూగుమీసాలు వున్న అందానికి మెరుగే పెడుతున్నాయి. హోస్టలు భోజనం పడకపోవటంచేత "సీజనుటిక్కట్టు" మీద రోజూ వెళుతూ వస్తూంటాడు కాలేజికి, స్వగ్రామం బందరుకు సమీపమవటంచేత. సరిగ్గా తొమ్మిదింటికి భోజనంచేసి రైలెక్కితే కాలేజి 'ఫస్టుబెల్' అయ్యేసరికి చేరుకునేవాడు. మళ్లా సాయంత్రం ౫ గంటలబండిలో తిరిగివెళ్లిపోతాడు. శేషయ్య గోపాలంతండ్రి. ౫౫ ఏళ్లకి తక్కువుండవు. గ్రామకరణమవటంచేత కొద్దో గొప్పో పలుకుబడి లేకపోలేదు. ౫౦, ౬౦ ఎకరాలు పల్లం వుంది. కొంచెం వయసుమళ్లిన తర్వాత భార్యపోవటంచేత మళ్లా వివాహంచేసుకోలేదు. మగపిల్లాడుంటంకూడా ఆయన పునర్వివాహం చేసుకోకపోవటాని కారణమని అంటారు కొందరు. నరసమ్మ శేషయ్యఅప్ప. చిన్నతనంలోనే వితంతువవటంచేత తమ్ముడిదగ్గిరే వుంటోంది. తమ్ముడిభార్య పోయినదగ్గిర్నుంచీ గోపాలాన్ని మరీజాగ్రత్తగాను, ప్రేమతోను పెంచుతోంది. కొడుకూ, కూతురూ, అంతా అతనే అవటంచేత శేషయ్య అయినా గోపాలాన్ని గారాబంగానే చూస్తూంటాడు. 'గారాబపు పెంపకం' గోపాలాన్ని చిన్నప్పట్నుంచీకూడా ఏమీ పాడుచెయ్యలేదు. తండ్రి అంటే భయంగానే వుండేవాడు. పెద్దవాడవుతున్న కొద్దీ గౌరవం చూపటంకూడా నేర్చుకున్నాడు. తండ్రి చెప్పేదూ ఎదిరించేవాడు కాదు. నిజానికి ఎదిరించదగినమాటలు చెప్పేవాడూ కాదు తండ్రి.

పెళ్లివిషయం ఒకటిరెండుసార్లు ప్రస్తావిస్తే "బి. ఏ. అవనియ్యండి" అన్నాడు గోపాలం. దాంట్లోనూ సబబుంటంచేత తండ్రికూడా "సరేలే. అల్లాగే కానియ్యి" అన్నాడు. ఇంగ్లీషు చదువుకుంటున్నా కొడుక్కి దురభ్యాసా లేమీ అలవడకపోవటానికి శేషయ్య సంతోషించేవాడు.

ఆరోజు స్టేషనుమాస్టరుయింటికిటికీలోంచి తనకేసి చూసిన ఆపిల్ల చూపులు గోపాలంమనస్సుకి కొంచెం కలతకల్పించాయి. మర్నాడుకూడా అలాగే ఆఅమ్మాయి రైలు స్టేషనులో కొచ్చేసరికి అ లోంచి తనకేసి అలాగే నిర్మలంగా చూడటం అతనికి ఆశ్చర్యంకు కలిగించింది. సాయంత్రం బండిలోంచి వచ్చేటప్పుడుకూడా కిస్తుందేమో అని చూశాడు. కాని కనిపించలేదు. ఆ అమ్మాయి రైల్లో వెళ్లేవాళ్లని చూట్టం అలవాటేమో అనుకున్నాడు. తనున్న పెట్టెకేసి, తనకేసి, తనకళ్లల్లోకి, అసలే పెద్దకళ్లని యి పెద్దవిచేసుకుని, ఎందుకలా చూడాలి? ఆ అమ్మాయి చూపులకు అర్థం తెలుసుకుందామని గోపాలం తని, ఆదివారాల్లోనూ, మ హ్నపురైల్లోనూ, ప్రత్యేకం పనిలేకపోయినా రెండుమూడు ప్రయాణంచేశాడు. కాని ఆపిల్ల కనిపించేదికాదు. మళ్లా స వారం ౯ గంటలరైల్లోకుటుకు ప్రత్యక్షమయ్యేది 'దేవి'. ఆమాపు చిలిపితనంకాని, చంచలత్వంకాని ఎప్పుడూ కనిపించేదికాదు. చూపుల్లోమాత్రం కొంటెతనం అదీ వుంటే ఆపిల్ల మళ్లీ చూస్తుందా? కాని అతనికిమాత్రం ఎంతసేపైనా ఆముఖ చూస్తూండాలనిపించేది. వారానికి అయిదురోజులూ, ప్రతిరో ఆ పదినిముషాలూ అతనికళ్లకోవిందు. కాని అప్పుడప్పుడు ర మూడురోజులు నాగాపడుతూవుండేది విందుకి.

*            *            *            *

గాలిబుసాహెబుపూర్వీకు లసలు కాన్పూరు ప్రాంతపువా ఆరోజుల్లో వాళ్ళకి చిన్న జాగీర్దా అదీ వుండేది. కాలక్ర ప్రభుత్వాలు మారుతూవుంటంమూలాన వాళ్ల జాగీర్లు క్రమ నశిస్తూవచ్చాయి. గాలిబుకి ఐదుతరాలవెనకవరకూ అసలు హిందూ బ్రాహ్మణులే. అప్పుడు స్వస్త్రీమానసంరక్షణార్థం త వరిక స్తే నామకార్థం మహమ్మదీయమతం స్వీకరించాలిసొచ్చి కాని యితరమహమ్మదీయులతో సంబంధబాంధవ్యా లేమీ కునేవాళ్లు కాదు. హిందూసంఘం వాళ్లని వెలేసింది. అ అప్పుడు మహమ్మదీయమతం నామకార్థం పుచ్చుకున్న ఆ కుటుంబాల్లోనే సంబంధబాంధవ్యాలు జరుపుకుంటూవచ్చా జాగీర్లు సాంతం జీర్ణించేసరికి ఆకుటుంబాలవాళ్లు తలోమూలకీ పోవాలిసొచ్చింది. ఆసందర్భంలో గాలిబుతాత ఆంధ్రదేశ వచ్చాడు, తన ఒక్క కొడుకు, కోడలుతోనూ. గాలిబుతం కూడా గాలిబు ఒక్కడే కొడుకు. ఆరోజుల్లో ఎలాగో తంట పడి, బోలెడుడబ్బు ఖర్చుచేసుకుని, తమకులంలో పిల్లని ఎ అలా గాలిబుకి ముడిపెట్టాడు తండ్రి.

ముసలిఘటాలు దాటిపోగానే మిగిలిందల్లా గాలిబు, భారా మొదట్లో గాలిబుకూడా తండ్రితోపాటే గుంతకల్లులో రై ఎదో ఉద్యోగం సంపాదించాడు. పెద్దవాడౌతున్న కొద్దీ బస్తీల మీద విసుగుపుట్టి శాంతంగా వుండొచ్చని పల్లెటూరుస్టేషను 'పె కు 'ట్రాన్సుఫరు' చేయించుకున్నాడు ఓనెల్రిందట. గాలిబు

౫౫, ౫౫ ఏళ్లకి తక్కువుండవు. అయినా కాయకష్టంచేసేవాడవటంచేత అన్నేళ్లున్నట్టు కనిపించడు. దబ్బపండుఛాయ. మంచి ఒడ్డూ, పొడుగూ గలవాడు. పాతికేళ్లైనప్పటికి బుర్ర బోడైంది, గడ్డం పెంచి, లుంగీ అదీ తగిలించి, వికృతంగా తయారవడు. మీసాలు మున్నాయి. సన్నటితీగల్లాగా ముస్సమస్స మెరుస్తున్న ఆ కృత్రిమపు నల్లరంగు వెయ్యకపోవటంచేత తుంచిపోయి యి మీసాలు. స్త్రీ నోటలపాగా సాధారణంగా వుంటుంది. ఆంధ్రులపద్ధతిని పంచకడతాడు. ఏళ్లు ముదిరినప్పటికీ తేజం ఏమాత్రం తగ్గలేదు. ఆయన్ని చూస్తే ఎవరూ తురక అనుకోరు. చెప్పినా నమ్మకుండా ఆశ్చర్యపడతారుకూడాను.

రైల్వేవాళ్లిచ్చే 'కొంప' విశాలమైనది కాకపోవటంచేత యింటి వెనకాల ఓ షెడ్డులాటిపాక నిర్మించాడు గాలిబు. వసారా ఓ యూరోపియన్ పాకాల ఆవరణకూడా చేయించాడు. ఆయింట్లో గాలిబు, అతనిభార్య మెహర్, కూతురు జానీ. మొదట్లో పిల్లలంతా చచ్చిపోతూవచ్చారు గాలిబుకి. చివరికి జానీ పుట్టు పుట్టుకతోనే పెద్దజబ్బుచేసి ప్రాణంమీదికి వచ్చి ఎలాగో అలా జానీఅంటే మహాగారాబంగా చూసుకుంటారు. జానీతరవాత అసలు పిల్లలే పుట్టలేదు. నిజానికి అనుకోందు కారణం లేదుకూడాను గాలిబుకి. జానీ కిప్పుడు ఉన్నే ళ్లుంటాయి. కూతురు ఎదుగుతున్నకొద్దీ గాలిబుకు ఓరకం విచారం కలుగుతూండేది. ఒక్కొక్కప్పుడు కూతుర్ని ఒళ్లో పెట్టుకుని, యీమాటా ఆమాటా మాట్లాడుతూ, జానీ అమాయకపుకళ్లలోకి జాగ్రిగా చూసిచూసి ఒక్కమాటుగా చేతుల్లోకి వొక్కసారి అదోవిధంగా మొహంపెట్టుకుని, కూతుర్ని ముద్దుపెట్టుకునేవాడు. అతని కళ్లు కొంచెం చెమ్మగిల్లేవికూడాను. ఒక్క మొహం జానీ "ఏమిటి నాన్నా, ఎందుకలా చూస్తారు?" అని అడిగితే "ఏం లేదమ్మా. ఏంలేదు" అని మళ్లా దగ్గరకు తీసుకుని, శిరస్సు నిమిరేవాడు. ఒక్కొక్కప్పుడు మాత్రం చెప్పేవాడు "జానీ పరాయిదైపోతుందిగదా నాతండ్రి నిన్ను వెతికి వెతికి తెచ్చి ముడేసి 'కుముక్లు' దాటకుండా ముత్తంమీద. నాచిన్ని జానీని ఎవరికిస్తాను? ఎక్కడని? తిరిగితేమటుకు దొరుకుతారా? తురకసాయిబ్బులకిస్తావా నీ? ఏమిటి చేసేది? హిందువుల్లో మనం చెలి" అని.

"అదేమిటండీ? పిల్లపెళ్లి మానేస్తారా, ఏసాయిబ్బు కా స్తబుద్ధిమంతుడిని, చదువుకొన్నవాడినిచూసి యివ్వాలి వాకర్మంకాలితే 'నా'అనుకునేవా ళ్లెవరూ లేకపోయిరి!" మెహర్ కొంచెం గద్గద తో.

"పోతే పోనియ్యి. ఇక్కడి యీళ్లల్లో ఎవరికి యివ్వను. కాకపోతే నాజానీ నాదగ్గిరే వుంటుంది." అనేవాడు గాలిబు కొంచెం పట్టుదలతో.

"వినా చూడండి! మీయిష్టమొచ్చినట్టు చేద్దురుకానీండి. పిల్లదగ్గిరలా కళ్లనీళ్లు పెట్టుకున్నట్టుగా వుంటే భయమెయ్యదు టండీ, పసిదయ్యి, దానికి." అని మందలించేది మెహర్.

ఓమూ టీసంభాషణ జానీ చాటుగుండా నుంచుని విని, తండ్రి అటు వెళ్లగానే "నాన్నగా రేమిటంటున్నారు నీతో" అని తల్లి నడిగింది.

"ఏముందీ?...విన్నావేమిటే?...నీపెళ్లి చేస్తారుట" అంది తల్లి కొంచెం నవ్వుతూను.

"కాదులే అమ్మా...నేనే...చూడు...నిన్నూ, నాన్ననీ విడిచిపెట్టుండలేనే...నాకు పెళ్లి ఒద్దు" అంది జానీ, కొంచెం గద్గదంతోనూ, సిగ్గుతో తడబడుతూ, తల్లివొళ్లోకి తలదూర్చి తన అమాయకపుకళ్లతో, తల కొంచెం పైకెత్తి ఏం చెబుతుందోనని తల్లి మొహంలోకి చూస్తూను.

"నిన్ను విడిచిపెట్టి నేంమాత్రం ఉండగలనూ అమ్మా..." అంటూ, కొంచెం చిరునవ్వు తెప్పించుకుని బిడ్డను కౌగలించుకుని, నొసట్లో ముద్దుపెట్టుకుంది మెహర్.

3

గోపాలం రోజూ రైల్లో వస్తూపోతూండడంచేత అతను ఫలానావాడనీ, ఫలానిచదువు చదువుతున్నాడనీమాత్రం తెలుసు గాలిబుకి. గోపాలానికి తెలుసు తనని కిటికీలోంచి రోజూ ఆప్యాయంగా చూసేది గాలిబుకూతురనీ, ఆ అమ్మాయి యింకా పెళ్లికాలేదనీని. అంతకితప్పితే గాలిబుకీ, గోపాలానికీ అట్టే గొప్పపరిచయం లేదు. కాని గాలి బంటూవుండేవాడు గోపాలంతో..."ఎప్పుడన్నా రండి మాయింటికి. నాకూ యీనే పెవరూ బంధువులూ, స్నేహితులూ లేరు. మీవూరూ దగ్గిరేనయ్యె..." అని.

"దానికేంలెండి?...వస్తాలెండి ఎప్పుడైనా" అనేవాడు గోపాలం.

✶


సెప్టెంబరుఆఖరువారంలో కాలేజీ మూసేశారు. గోపాలానికి పిచ్చెత్తినట్టయింది. అతను బస్తీ వెళ్లటానికి అవసరం అట్టే కనిపించలేదు. ఒకవేళ ప్రత్యేకం పనికట్టుకువెళ్లినా అకిటికీ దొక్కపోయిన మొహంతో ఏనుకళ్లూ పెట్టుకుని వికృతంగా చూసేది. అరవిందం అక్కడుండేదికాదు. ఓరోజు మధ్యాహ్నం రైలులో బందరులో పనుందని యింట్లో చెప్పి బైల్దేరాడు. గాలిబుయింటికళ్లే అతను బైల్దేరిందికూడాను. అట్టేమ కొచ్చేసరికి గోపాలం రైలు దిగాడు. గాలిబు ఆనందంకూడిన్తూ కరస్పర్శచేసి "చాలా సంతోషమైంది, మీ రిలా వచ్చారు!!" అన్నాడు.

"కులాసాకి క్షేమ... రోజూ బందరంటే విసుగుపుట్టి యిలా వచ్చాను!" అన్నాడు గోపాలం...... రైలువెళ్లగానే గోపాలం,

గాలిబు కబుర్లుచెప్పుతుంటూ యింట్లోకొచ్చి కమలతపారాలో శకో తడిచేత్తో కళ్లనుదుచుకుని కాళ్లకదుక్కుని ఒచ్చేటప్పుడు ఒక్క- కుర్చీలోనూ కూర్చున్నారు. గాలిబు తెచ్చినదిద్దాడు రెండు బత్తాయి గులాబిపువ్వు కోసుకుని వాసనచూస్తున్న నెపంతో ఒక్కమాటు ముద్దెట్టుకున్నాడు గులాబిని ఆబుల్లినవం. జానీచే దోహదంచేయబడిందని. అతని కలా తెలిసిందో!

నెమ్మదిగా బత్తాయితొనలు తింటూ గాలిబు, గోపాలంతలో కుర్చీలో కూర్చున్నారు.

“మీరు మాయింటికి రావటం చాలాసంతోషమైంది.” అన్నాడు గాలిబు.




కాయలు, రెండు పీసుకేసుపళ్లు టేబిల్ మీదపెట్టాడు నౌకరు. గోపాలం కాళ్లు కడుక్కొస్తానని దొడ్లో మూలగావున్న నూతిదగ్గిరికెళ్లాడు. ఇంతలోకే దుస్తులు మార్చుకుంటానికని గాలిబు లోపలికెళ్లాడు. ఆదిన్నితనాన్ని చూసి గోపాలం సంతోషించాడు. గులాబి, సన్నజాజి కలసిన ఆఘుమఘుమ అతని ఒళ్లు పైదుర వీంచింది. ఆసన్న జాజిమొగ్గలో జానీ తనువు చూశాడు గోపాలం. గులాబి రేకుల్లో జానీపెదిమల నిగనిగ కనిపించింది. అప్పుడప్పుడే కొంచెంగా చిగురిస్తున్న అలేతతమలపాకుల్లో జానీసన్నటివేళ్లు ప్రతిఫలించాయి. ఆ అవిసె మొక్కని పెనేసుకున్న ఆ ఒక్క తమలపాకుతీగని మాటిమాటి గోపాలంకళ్లు చెమ్మగిల్లాయి. తనకే తెలనా చూస్తున్నారేమోనని ఒక్కమాటు తపారావేపుకి తలతిప్పి

“వాసనచూస్తున్న నెపంతో ఒక్కమాటు ముద్దెట్టుకున్నాడు...”

"మీరు చాలా ప్రేమస్వభావులు నిజంగా" నవ్వాడు గోపాలం కొంచెం నవ్వుతూను.

"అటువంటిస్వభావం ఉన్నవాళ్లకే ఆస్వభావం యితరులో కూడా కనిపిస్తుంది..." అని "చూడండి...తెలీక అడుగుతాను. మీకు వివాహమైందా?" అన్నాడు గాలీబు. "వివాహమైందా?" అనేసరికి గోపాలం ఉలిక్కిపడ్డట్టు చూసి "......అ......లేదు. యింకా చేసుకోలేదు..." అన్నాడు.

గాలీబు అదోరకంగాచూస్తూ"...అయితే...౨౦ ఏళ్లుంటాయనుకుంటా. విద్యపూర్తయింతర్వాత చేసుకుందా మనుకున్నారు కామాలు!" అన్నాడు. గోపాలం తన భావాలేమీ బయటకు కనపరచదలుచుకోలేదు.

"ఆ...లేకం!...౨, 3 నెలల్లో జరుగుతాయి కూడాను."

అని మొదటిప్రశ్నకే మాత్రం జవాబుచెపుతూ మాటమారుద్దామని... "అయితే...చూడండి...అసలు మీ దీశీయ కాదనుకుంటా" అన్నాడు గోపాలం బత్తాయితొన నోట్లో వేసుకుంటూను. "కాదండి. మా పూర్వీకుల దశలు కాశ్మీరప్రాంతం. పెద్ద జాగీర్దారులు కూడాను. కాలక్రమాన మాస్థితిలావచ్చింది...సాయిబ్బులనిపించుకోవాల్సి..." అన్నాడు గాలీబు. గోపాలాని కొంచెం ఆశ్చర్యంవేసింది "సాయిబ్బులనిపించుకోవాలి సొచ్చింది" అనేటప్పటికి.

"అంటే?" అన్నాడు గోపాలం సాశ్చర్యంగా గాలీబుకళ్లల్లోకి చూస్తూ.

"౫ తరాలక్రిందట మావాళ్లు స్వచ్ఛమైన హిందూ బ్రాహ్మణులు. మానాన్న చెపుతూండేవాడు...అప్పుడు కొన్ని కారణాలచేత మావాళ్లు మహమ్మదీయమతం పుచ్చుకోవాలిసొచ్చిందిట" అన్నాడు గాలీబు. గోపాలం నివ్వెరపోయాడు. "మొదట్లోనే అన్నా, మిమ్మల్నిచూస్తే సాయిబ్బుల నెవరూ అనుకోరని" అన్నాడు గోపాలం.

"అప్పట్నుంచీ మహమ్మదీయమతం పుచ్చుకున్న మాకుటుంబాలెన్నొ వున్నాయో వాటిల్లోనే సంబంధ బాంధవ్యాలు చేసుకునే వాళ్లు మావాళ్లు. మాతండ్రి నాపెళ్లికి పడ్డపాట్లు నాకు బాగా గుర్తున్నాయి, కుదుట్లో పిల్ల దొరక్క. ఇతర మహమ్మదీయులకీ మాకూ ఏమీ సంబంధంలేదు. మతాంతరులైనామని హిందువులు మమ్మల్ని వెలివేశారు మొదట్లో. మళ్లా హిందువుల్లో కొస్తామన్నా రానియ్యలేదు. అంచేత వాళ్లకీ మాకూగూడా ఏమీ సంబంధాలు కలవటానికి వీల్లేకపోయింది. ఇదంతా అప్పటిమాట. అసలు నాకిప్పుడు అవుద్దేశమే లేదులెండి. ఇప్పటికీ ఆవేపున మజ్ఞాతులు హిందూ బ్రాహ్మణులున్నారు..."అని ముగించాడు గాలీబు. గోపాలం చెవులు దోరపెట్టుకొని విన్నాడు.

"అయితే యిప్పుడు మీ ఆచారవ్యవహారాలు?" అన్నాడు గోపాలం కాస్సేపుండి.

"ఏముందీ?...నాకు తెలిసినంతవరకు మాతండ్రి మసీదుకెళ్లేవాడు కాదు. దేవాలయాల్లోకి హిందువులు రానిచ్చేవాళ్లూ కాదు. ఇహ చేసన్నారూ? నా కెక్కడికి కెళ్లటానికీ యిష్టంలేదు. భుజించే వస్తువులు అప్పుడూ యిప్పుడూ ఎప్పుడూ ఒకటే! మత్స్యమాంసాదులు వర్జ్యం!" అన్నాడు గాలీబు.

"మీ కిటువేపు బంధువు లెవరన్నా వున్నారా?" అన్నాడు గోపాలం.

"మీలాంటి స్నేహితులే" అని జవాబుచెప్పాడు గాలీబు నవ్వుతూ. గోపాలం చటుక్కున లేచాడు, నేను మళ్లా మీదర్శనం చేసుకుంటా నంటూ. అల్లా లేవటం గాలీబుకి కొంచెం ఆశ్చర్యం కలిగించింది.

"అప్పుడే వెడతారా?...ఎప్పుడన్నా యిలాగే కనిపిస్తూండండి...ఈస్టేషనుపనిలో నాకు తీరికే వుండదు ఎక్కడికన్నా రావటానికైనాను" అన్నాడు గాలీబు లేస్తూ.

"ఆఁ...దానికేం లెండి! అలాగే, శలవు." అంటూ గోపాలం పొలాలకేసి వెళ్లిపోయాడు. పదడుగులు గోపాలంతో బైటికొచ్చి, చూపానినంతవరకూ అతనికేసే చూస్తూ, "ముద్దైన కుర్రాడు" అనుకుంటూ లోపలి కెళ్లాడు గాలీబు.

గాలీబు చిన్నగదిలో కొచ్చేసరికి కిటికీలోంచి గబుక్కున ఉరికింది జానీ. "ఏమిటమ్మా...అలా ఉరికావేమిటి?...దెబ్బతగలదూ?" అన్నాడు గాలీబు.

"ఆఁ. ఏంలేదు." అంటూ తలొంచుకొని సిగ్గుపడుతూ సావిట్లో కొచ్చింది జానీ. కిటికీలోంచి గాలీబు పొలాలకేసి చూశాడు. దూరాన పొలంగట్లమీదుగా నిమ్మదిగా నడుస్తున్న గోపాలం యింకా కనిపిస్తూనేవున్నాడు. గాలీబు వెనక్కి తిరిగి సావిట్లోకి చూశాడు. అతని కళ్లల్లో ఆలోచన కనిపిస్తోంది. "ఆయన వెళ్లాడేమిటీ?" అంటూ మెహార్ గదిలో కొచ్చింది.

౪

మొట్టమొదట్లో అతను ఆపిల్లని చూసింది ఏదోతమాషాకే. రెండోరోజుకూడా సరిగ్గా అలాగే చూస్తూండేటప్పటికి ఆపిల్లని గోపాలం కేవలం అందం, సౌందర్యంకోసం చూడటం మానలేకపోయాడు. ప్రతిరోజూ అలా తనకేసే చూస్తూండటం గోపాలం దృష్టికి మరికొంచెం అర్థంకల్పించింది. సహజమానవస్వభావం క్రమంగా గోపాలం 'చూపుల'ని ప్రేమచ్ఛాయల్లోకి దింపింది. గాలీబుపూర్వీకులు హిందూబ్రాహ్మలని తెలుసుకునేసరికి జానీ తన హక్కుభుక్తమైందని అనుకున్నాడు గోపాలం — అత్యుక్తమే!

సంఘంచేత వ్యవహరింపబడేది: అతను స్వచ్ఛమైన హిందూ బ్రాహ్మణయువకుడు. ఆపిల్ల కేవలం మహమ్మదీయస్త్రీ. అతనికి

ఆపిల్లకి మధ్య వెయ్యిహిమాలయా లున్నాయి; కోటిసముద్రా లున్నాయి. పైగా కర్కశహృదయంతో సంఘం ఉంది.

"ఏకురకయువకుడికో యిచ్చి పెళ్లిచేస్తారు ఆపిల్లని వాళ్ల వాళ్ళు. ఆ అమ్మాయీ, ఆ అబ్బాయీ కాపురంచేస్తుంటారు. ఆ అబ్బాయి నేనుచూసే ఆ అమాయికపుకళ్లల్లోకి తన క్రూరదృష్టుల్ని ఖరపుతాడు. ఆయువకుడు ఆపసిచెక్కిళ్లని తన మొరటుపెదిమెల్తో ... ... ... అజాజిమొగ్గను అతను నలిపేస్తాడు. అవలిగిపోయిన తనువులోకూడా వాడుమటుకు జీర్ణశృంగారం గోచరిస్తుంది. ఆమే అతనూ భార్యాభర్త లౌతారు ... ... ఛీ! మావాళ్లు నన్ను పెళ్లిచేసుకోమని నిర్బంధిస్తారు. ౫ వేలు కట్నమిస్తారు. అవును, పిల్ల కూడా బాగానే వుంటుంది. ఔతే ఏం! నా కాపిల్లయం దిష్టం ఉండదు. బలవంతంగా చేస్తారా పెళ్లి? ఎందుకుచేస్తారు? చేస్తే ఆపిల్లని చూదినప్పుడు నాకళ్లు కాలిపోవూ? ముట్టుకుంటే ఒళ్లు గగుర్పొడవదూ? కౌగలించుకుంటే మళ్లు సుడ్చుకోవూ? కాపురం చేస్తే నాశరీరం భస్మమైపోదూ? ఏమైనాసరే, అటువంటి పిల్లనే చేసుకుని సంఘంకోసం గొడ్డల్లే పిల్లల్నికనాలీ? ఇది సంఘమర్యాదా? నాకిష్టమైన, నన్ను యిష్టపడిన ఓఅమ్మాయిని వివాహమాడటానికి — తను కల్పించిన మతభేదమంటూ ఓటి తెచ్చిపెట్టి సంఘం అడ్డుతగులుతుందీ? తరిమివేస్తుందీ? హత్యచేస్తుందీ?"

ఈభావాలు అతని మనస్సులో కొచ్చేసరికి గోపాలానికి పిచ్చెత్తినట్టయ్యేది. మనశ్శాంతికోసం పొలంగట్లంబట్టి షికారు కెళ్లేవాడు. పంటకాలువమీది పిల్లగాలులు వెచ్చగా తగిలేవి. లేతపైరుల్లోని శ్యామలచ్ఛవి ఎడిపోయినట్టు కనిపించేది. పక్షుల కలకలలతనికి వినబడేదికావు. ఉదయిస్తున్న చంద్రబింబం ఎర్రగా కాల్చిన ఉక్కుసుండల్లే వుండేది. తలలోని శైత్యవేగం తగ్గేదికాదు.

"అవును. ఆ అమ్మాయిచూపులు నా కలాగే అర్థమయ్యాయి. ఆ అమ్మాయి నన్ను ప్రేమించకపోయినాకూడా నాప్రేమని నేను మరల్చుకోను. ఆ అమ్మాయి నన్ను ప్రేమించటంకోసం నేను ఆ అమ్మాయిని ప్రేమించడంలేదు ఆ అమ్మాయే నన్ను తిరస్కరిస్తుంది! నాకు విచారంలేదు. ఆ అమ్మాయితండ్రి మావివాహాని కంగీకరించకపోయినా నేను దుఃఖించను కాని సంఘంకోసం, సంఘానికి భయపడి అలా చేస్తే నేను సహించను. ప్రేమబూదిలో సంఘాన్ని పైశాచికతాండవం చెయ్యనివ్వను" అనుకుని కొంచెం శాంతించేవాడు గోపాలం ఒక్కొక్కప్పుడు.

తండ్రితో చెప్పదామనుకున్నాడు తన ఉద్దేశాన్ని. కాని తగిన అవకాశం దొరకలేదు. అసందర్భంగానైనా సరే, చెప్పటానికతని కిష్టం లేకపోయింది. కొడుకుమొహంలో మార్పు లేమయ్య కనిపెట్టకపోలేదు. అయితే ఆయన అనుకుంది, యీడొచ్చిన కుర్రాడు. కాస్త పెద్దపిల్లని త్వరలో ముడిపెడితే సరిపోతుందని. త్వరలో లింటికొస్తే ఎంతబాగుంటుందో అని అతని కుంది.

మేనల్లుడికి విద్యాధికురాలితోబాటు ఈడైన పెళ్లాం వస్తుందిగదా అని కూరమ్మకి.

కాని గోపాలానికిమటుకు మనోవ్యథ—వ్యథగానేవుంది.

×

"అతను చాలా బుద్ధిమంతుడు. తెలివిగల అబ్బాయికూడా మనిషైనా బాగానేవుంటాడు..." అంది మెహర్.

"ఎవరుకి?" అన్నాడు గాలీబు.

"ఆయనండీ? మొన్న సాయంత్రం రాలేదూ? ఎర్ర బక్కపల్చగా వుంటాడు! అంతా మరిచిపోయినట్టు?" అంది మెహ[illegible]

"ఎవరబ్బా? జ్ఞాపకం సుంటుందా?" అన్నాడు మరిచిపో[illegible]నట్టు గాలీబు.

"మరేనే?... వేమాలండి మీరు.... మాపైన కుర్రాడు అ[illegible] కూడాను. బ్రాహ్మలేటు... పెళ్లి కాలేదని, అదీ చెప్పాడు... [illegible] కద్దరధోవతీ అతనూ... జ్ఞాపక మొచ్చిందా?" అంది మెహర్.

"కానియ్యి వర్ణన...యింకా?...ఏళ్లు ముదిరినకాద్దీ..." [illegible] కళ్లల్లోకి అదోరకంగా చూశాడు గాలీబు.

"చాల్లేద్దురూ?...మరీ చిన్న పిల్లాడై పోతున్నారు... కాదు కానీండి" అంటూ యింకొంచెం దగ్గిరగా జరిగి... యీడుకుర్రా డుండాలండీ మన జానీకి" అంది మెహర్ కొం[illegible] నిమ్మదిగాను.

"ఊహూ!...ఇంకా ఎవరి కెలాంటివాళ్లు కావాలో చెప్ప[illegible] అన్నాడు గాలీబు తమాషాగాను.

"ఒబ్బ! నవ్వులు గాదండీ! అసలు అది ఎలాగో వుంటోంది [illegible] మధ్య మరీని...యీడొచ్చిన పిల్లవునా?" అంది మెహర్.

"నాకు మాత్రం తెలీ దేమిటి? సంబంధం కుదరాలి" అన్నాడు గాలీబు.

"కుదరాలా అంటే? యింట్లో కూర్చుంటే ఎలా కుదు[illegible] దేమిటి? ఆ అబ్బాయికి పెళ్లి కాలేదని కాదూ చెప్పింది?" అ[illegible] మెహర్. ఆమెచూపులలో అర్థం లేకపోలేదు.

"అంటే! నీ కల్లుడవాలనా ఆ అబ్బాయి?" అన్నాడు గా[illegible] కొంచెంగా నవ్వుతూ, మెహర్ మొహంలోకి చూస్తూను.

"అవాలనంటే ఔతుందేమిటి?...వినా అనుకుంటాని[illegible] ఏదోశాస్త్రంచెప్పినట్టు....ఆ అబ్బాయి హిందూబ్రాహ్మలు...[illegible] మా తురకబ్రాహ్మలమానరయ్యా" అంది మెహర్. ఆమెమాటల్లో కొంచెం విసుగూ, విచారం కనిపిస్తుంది.

"ఏమోలెండి...అదుగో అప్పుడే పదకొండైంది...గడియ చేసొస్తా." అని లేచింది మెహర్.

గాలిబుకి మొట్టమొదట్లో గోపాలాన్ని చూసినప్పుడే అతనంటే మంచి అభిప్రాయం ఏర్పడింది. అతనితో పరిచయం ఎక్కువైన కొద్దీ అతనిమీద ఓవిధమైన అభిమానంకూడా ఏర్పడింది. అతను తనింటికి వస్తూపోతూండడం గాలిబుఅభిమానాన్ని ఓవిధమైన ప్రేమగా మార్చింది. అతనికి పెళ్లింకా కాలేదని తెలుసుకునేసరికి తన ముద్దుకూతురు జానీ చటుక్కున జ్ఞాపకంవచ్చింది. మెహర్ మాటలవల్ల గోపాలాన్ని తన అల్లుడుగా చేసుకోవాలనిపించింది గాలిబుకి కూడా. ఆరోజు తను చిన్నగదిలోకి వెళ్లినప్పుడు 'జానీ' చటుక్కున కిటికీలోంచి దుమకటం, కిటికీలోంచి చూస్తే దూరాన గోపాలం పొలంగట్లంబడే వడుస్తూండడం గాలిబుతర్కాన్ని స్థిరపరచింది.

కాని—గోపాలం యిష్టపడొద్దూ?...గోపాలం బంధువులు, వాళ్లు అంగీకరించొద్దూ?...అన్నిటికంటె సంఘం పూరుకో వద్దూ?...ఆప్రశ్నలకి సమాధానం గోపాలమే చెప్పాలనుకున్నాడు గాలిబు. అతన్నడిగితే ఏమనుకుంటాడో? ఐనా అడగటానికే నిశ్చయించుకున్నాడు.

జానీమనస్సుయొక్క అస్థిరతేమిటో ఆమెకే తెలియాలి. అసలు మొదట్లో యథాలాపంగా తూర్పువేపుకిటికీలోంచి రైలుకేసి చూసింది. చూసే మాత్రంతోనే గోపాలంమొహం కొట్టచ్చినట్టు కనిపించింది. అప్పట్లో ఆమెకి ఏయితరభావాలు లేవు. కాని ఎంతసేపైనా ఆముఖం ఊరికే చూడబుద్ధయేది. నిజానికాసేపు ఆమెకితరము లేవీ కనిపించేవికావు. మర్నాడుకూడా రైలొచ్చేవేళకి అతను కనిపిస్తాడేమో చూద్దా మనిపించింది. కిటికీలోంచి చూస్తే ఆసుందర విగ్రహం ప్రత్యక్షమైంది.

అతనికి తనమీద అంతదయ ఎందుకు కలిగిందో ఆమెకే ఆశ్చర్యమేసింది. ఆమె సంతోషించింది. ఆమె అతన్ని మొదట్లో పూరికే సౌందర్యంకోసమే చూసింది. క్రమంగా అతని కళ్లల్లో బుద్ధిసూక్ష్మత చదివింది. అతనుకూడా తనవేపే చూస్తున్నట్టు ఆమెకి తెలుసు. యుక్తవయస్సువచ్చిన తాను అల్లా ప్రవర్తించటం తప్పేమో అనుకునేది ఒక్కొక్కప్పుడు. తప్పయితే తన కలా చూడాల్నెందుకుంటుంది? తప్పయితే తన గుండెలు కొట్టుకోవూ? అలా జరగటం లేదుకనక తప్పుకాదని సమాధానపరచుకొనేది. కాని ఎవరన్నా చూస్తారేమోనని భయమేసేది. చూస్తేమాత్రం ఏం తప్పులేనప్పుడు అనుకునేది వెంటనే. ఏరోజన్నా తను అక్కడ కనిపించక పోతే పాపం అతని కెలా వుంటుందో అని జాలిపడేదికూడాను. అతను తన నలా ఎందుకు చూడాలి తను అతన్ని చూసినట్టు? తనేమో అతన్ని 'సౌందర్యం' కోసం చూస్తోంది. అతనుకూడా అందుకేనేమో? ఔనే, తనూ అందంగానే వుంటుందికామాలు. అతను తనని 'సౌందర్యం' కోసం చూస్తున్నాడనుకునేసరికి జానీకి ముసిముసినవ్వులు, మనసిగ్గు వచ్చేవి.

ఆరోజు గోపాలం వాళ్లింటికి వస్తాడని జానీ అనుకోలేదు. గదిలో ఏదో పుస్తకం చదువుకుంటున్న జానీ బైట కాళ్లచప్పుడు వినబడేసరికి కిటికీలోంచి యిట్టే చూస్తే అతనూ, తనతండ్రీ ఏదో మాట్లాడుకుంటూ వాళ్లింటివేపుకే వస్తున్నారు. అతన్నదివర కెప్పుడూ అంతసమీపంలో చూడలే దామె. అతని మాటకూడా ఆమె ఎప్పుడూ వినలేదు. అంతదగ్గిర్లో ఆమె అతన్ని చూట్టం, పైగా అతను మాట్లాడుతూండటం జానీఒళ్లు పులకరించినట్టయింది. అప్రయత్నంగానే జానీచెయ్యి ఆమెపైట సవరించింది. నిట్టూర్పు రావటం ఎందుకో ఆమెకి తెలియలేదు. మొహంమీది రెండు స్వేదబిందువులూ పైటచెంగుతోనే తుడుచుకుంది. రెండునిముషా లలాగే నుంచుని, పుస్తకం మూసేసి, దక్షిణంవైపు దొడ్లోకున్న కిటికీదగ్గర కెళ్లి కిటికీకున్న తెరను కాస్త ఒత్తిగించి దొడ్లోకి చూసింది. గోపాలం దొడ్లో నూతిదగ్గిర కాళ్లు కడుక్కుంటున్నాడు. అతను తాను పెంచిన సన్నజాజులకేసి, తమలపాకుతీగకేసి, గులాబిమొక్కలకేసి బహుఆప్యాయంగా చూస్తూండటం జానీకి పట్టరాని సంతోషమైంది. తాను పెంచిన ఆచిన్నివనాన్ని తాను చూసుకున్నప్పుడు పొందే ఆనందంకంటె అతను చూస్తే ఎక్కువఆనందం పొందింది ఎంచేతో జానీ. అత నాలేతతమలపాకును తన సన్నటి బంగారుకణికల్లాంటి వేళ్లతో తాకుతే జానీచెక్కిళ్లు గిలిగింతలుపెట్టినట్టయినాయి. అతను ఒక్కపువ్వు కోసుకుంటే బావుండు ననిపించింది జానీకి. వాళ్ల అమ్మా,నాన్నా అక్కడుండకపోతే తనే కోసిస్తే ఎంతబావుంటుంది అనుకుంది. అతను ఒక్కగులాబిని తుంచాడు. ఆమె సంతోషించింది. అత నాపువ్వును వాసనచూస్తూ, యిటూ అటూ చూసి ఆపువ్వుని ముద్దెట్టుకున్నాడు. జానీకి సిగ్గేసింది కాస్త. పెదిమెలు నాలికతో ఒక్కమాటు తుడుచుకొని, ఒక్కగుటక వేసింది. అతని మీద బుల్లికోపం వచ్చిందికూడాను. చిన్నకోపంతో మిళితమైన ముసిముసినవ్వులు వస్తూవుంది లోలోపల. ఒక్కమాటు తలవంచుకుని, పైటతొలగిన తన ఉరోభాగాన్ని ఒక్కమాటు చూసుకొని, మోకాళ్లు ముడిచిపెట్టి, చేతులు రెండూ దగ్గిరికి తీసుకుని, పైట కొంగు ఒళ్లంతా కప్పుకుంది...తమలపాకుతీగకేసి అత నలా చూసినప్పుడు అతనికళ్లు కొంచెముగా ఎందుకు చెమ్మగిలాయో జానీ వూహించలేకపోయింది. జానీకి జాలేసింది. కొంచెంగా భయం కూడా వేసింది. అతన్నడుగుదా మనుకుందికూడాను జానీ. కాని సాహసించలేదు.

తాను అతని మాటలు వింది. దగ్గరలో అతని నడక చూసింది. తా నెంతో ఆనందంపొందింది. అతను గూడా తనని చూస్తే అత నెంతసంతోషిస్తాడో!...అత నింటికి వెళుతుంటే తాను కిటికీలోంచి చూపు అందేదాకా చూస్తూనేవుంది. అతను నిజానికి కనిపించనంత

దూరం వెళ్లిపోయినప్పటికీకూడా తన హృదయంలో అతను మెదులుతున్నట్టుగానే వుంది జానీకి...ఆరోజురాత్రి తను నిద్ర పోతున్నాననుకుని ప్రక్కగదిలో తల్లీ, తండ్రీ మాట్లాడుకునే మాటలు తాను విన్నది...... 'అతను నీ కల్లు దవాలనుందా ?' అన్నాడు తండ్రి. ఆమాట వినేసరికి జానీకి కొంచెం సిగ్గేసింది కూడాను. కాని "అంతభాగ్యంకూడానా ? అవాలనుంటే మాత్రం అవుతుందీ ?" అని తల్లి అన్నప్పుడు మాత్రం తనకి ఎక్కడలేని దుఃఖమూ వచ్చింది 'అతను నన్ను పెళ్లిచేసుకోడూ ? ఏం ? ఎందు కని ? నే నందంగా లేనూ ? లేకపోతే అత నెందు కలా ఆప్యాయంగా నాకేసి, ఆపెద్దకళ్లు పెట్టుకుని చూస్తాడు ? అతను చేసుకో నంటే నేనే అతనిదగ్గిరికెళ్లి 'నన్ను పెళ్లిచేసుకోవూ' అని దీనంగా అడుగుతా, అతని మన్నటివేళ్లు సెమ్మదిగా పట్టుకుని, అకుంఠరమైన మోహంలోకి చూస్తూ. అప్పటికీ చేసుకోనంటాడూ ?...అనడు అత నంత కఠినమైనఆయన కాడు. అతని కళ్లల్లో కర్కశత్వం లే అతని అందమైన ఆచేతులు నన్ను తిరస్కరించలేవు...ఎంతకీ చేసుకోకపోతే నే నిలాగే వుండిపోతా." అనుకుంటూ వుండేది జానీ లోలోపల. జానీమనోవీధిలో యీదృశ్యాలన్నీ తెరమీద సినిమాబొమ్మలల్లే పరుగెడుతుండేవి.

* * * *

ఆరోజు ఆదివారమాటంచేత గోపాలం గాలీబుదగ్గిరికి ప్రయాణ మయ్యాడు. రైలుదిగేదిగటంతోటే గాలీబు గోపాలాన్ని చిరునవ్వుతో ఆహ్వానించి, రైలు వెళ్లిపోగానే యిద్దరూ యింటికి వచ్చారు. దొడ్డి వసారాలో టేబిల్‌మీద చక్కరకేళీ పండ్లు, మైసూరుపాకం అచ్చులు పెట్టివున్నాయి. రెండు వెండిగ్లాసులతో మంచినీళ్లు గూడా వున్నాయి. ఇద్దరూ మామూలుగా చెరోకుర్చీలో కూర్చున్నారు.

"అలా సందేహిస్తారేం ? మొహమాటమల్లే వుంది మీకు ?" అన్నాడు గాలీబు కొంచెంగా నవ్వుతూను.

"మీదగ్గిరా ? ఉంటే మటుకు ? నిజంగా మీ ప్రేమపూరితమైన హృదయం నన్నీ ఆదరణని తిరస్కరించ నియ్యడం లేదు" అన్నాడు గోపాలం.

"స్నేహధర్మం మీ ప్రతిమాటలోనూ కనిపిస్తూనేవుంది.... నిజానికి స్నేహితుల ముందు బంధువు లోలెక్క ! ఒకొక్కప్పు డనుకుంటూవుంటా, స్నేహితులే బంధువులైతే ఎంత సంతోషంగా ఉంటుందో అని" అన్నాడు గాలీబు. అతని కళ్లల్లో ఎంతో అర్థం వుందని గ్రహించాడు గోపాలం.

"అనిపిస్తుందిగాని నిజానికి క్రియలో కొచ్చేసరికి మనమేం జంకుతాం ! స్నేహితులంటే ఒక్క మతంలో వాళ్లుమాత్రమే కాదయ్యే!" అన్నాడు గోపాలం. ఒకళ్ల మొహంలోకి ఒకళ్లు చూసుకున్నారు.

"చూశారూ ! యీ మత భేదాలంటే నాకు పరమాసహ్యం. స్నేహ ధర్మానికి ప్రేమ ధర్మానికి అడ్డం ఒచ్చే మతాలంటే మరీని" అన్నాడు గాలీబు. గోపాలం జవాబు చెప్పలేదు.

"అలా చీకారుగా కూడదామేమిటి?" అన్నాడు గాలీబే కాస్సేపాగి.

"ఓ.. అంతకన్నానా ?" అన్నాడు గోపాలం. అతనిమనస్సు కేవలం అక్కడే లేదు.

'డ్రస్సు' మార్చుకొస్తానని గాలీబు లోపలి కెళ్లాడు. గోపాలం కుర్చీలో కూర్చునికూర్చుని, ఏం తోచక, వసార్లోనే పచారుచేయడం మొదలెట్టాడు. అతని దృష్టి అప్రయత్నంగానే వసారాలోంచి గదిలోకున్న కిటికీవేపుకు మళ్లింది. కిటికీకున్న తెర ఓమూలకి ఒత్తిగించబడుంది. అతను ముగ్ధుడైపోయాడు. అంతదగ్గిరలో జానీ నెప్పుడూ అతను చూడలేదు. పైగా ఆమెవిగ్రహమంతా యిప్పుడు సంపూర్ణంగా కనిపిస్తోంది. ఉల్లిపొరలాంటి గులాబిరంగు పైటలోంచి పట్టుపూలజాకెట్టు స్పష్టంగా కనిపిస్తూ పైటయొక్క ఉనికినే సందేహాస్పదం చేస్తోంది. రెండుచేతులూ పైకెత్తి కిటికీఊచలు పట్టుకుని, ఆ నల్లటి కళ్లల్లోంచి తనకేసి నిశ్చలంగా చూస్తోంటే గోపాలంఒళ్లు పులకరించింది. ఆమె యీనాటి చూపుల్లో అతను యిదివరదాకా గ్రహించరాని ఓగొప్ప అర్థం గ్రహించాడు. గ్రహించి ఆనందించాడు. ఆనందించి కళ్లుమూసుకున్నాడు. కళ్లు తెరిచేసరికి కిటికీలో ఎవరూ లేరు.

"పంతులుగారూ కదదామా?" అని వెనకనుంచి గాలీబు మాటలు వినిపించాయి. గోపాలం ఉలిక్కిపడలేదు. మౌనంగా గాలీబుని అనుసరించాడు. గాలీబుకి ఆశ్చర్యం అయింది. తాను జానీకేసి చూస్తూవుండగా వెనకనుంచి గాలీబు రావటం, తండ్రిని చూసి, జానీ ఉలిక్కిపడకపోయినా అక్కడ నుంచో లేక గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్లటం గోపాలానికి తెలీదు.

ఊరికెలుపలి డొంక దాటేదాకా ఎవరూ మాట్లాడలేదు.

"నాజీవితంలోకల్లా నేను చెయ్యాలిసినవాటిల్లో కల్లా మిగిలిం దల్లా ఒక్కటి" అన్నాడు గాలీబు, ఆ నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ.

"ఆఁ...ఏమిటి అన్నారు?..." అన్నాడు గోపాలం ప్రపంచంలోంచో దిగొచ్చినట్టు.

"అవును...మా జానీపెళ్లి. అదొక్కటంటే ఒక్కటే...మా చిన్నిపెళ్లి..." అన్నాడు గాలీబు. గోపాలంప్రశ్న సరిగా వినిపించుకోలే దతను.

"అంటే ?...మీఅమ్మాయిపెళ్లి ? ఎప్పుడు చెయ్యాలని సంకల్పించారు ?" అన్నాడు గోపాలం. గాలీబుకళ్లల్లోకి కొంచెం ఆత్రంగా చూస్తూను. గాలీబు కాస్సేపటిదాకా జవాబు చెప్పలేదు. గోపాలం

విసురుగా చూశాడు. అతని కేంబి కేమం కనిపించలేదు. జేబు రుమాలుతో ముఖం తుడుచుకున్నాడు.

"మీరు అంతర్వర్ణవివాహాలు యిష్టమేనా?" అన్నాడు గాలీబు. గోపాలానికి ఆశ్చర్యంవేసింది. గాలీబుముఖంలోకి వింతగా చూస్తూ "క్షమించాలి. నే నడిగింది మీ అమ్మాయిపెళ్లి విషయం! నా ప్రశ్న, మీ రెండు కలా అడుగుతున్నారో నేను తెలుసుకోలేక పోతున్నాను" అన్నాడు.

"క్షమించాలి, సరిగ్గా సమాధానం చెప్పలేనందుకు. అంతర్వర్ణ వివాహాలవిషయంలో తమ ఉద్దేశం చెప్పాలి దయచేసి"...అన్నాడు గాలీబు రుమాలుతో మళ్లా ముఖం తుడుచుకుంటూను. గోపాలానికి విషయం బాగా అర్థంకాకపోయినా తన అభిప్రాయం చెప్పటం తప్ప వేరే సమాధానం కనిపించలేదు.

"బాహ్యవర్ణ మేదైనా ఫరవాలేదు, భావవర్ణ మేకమాత్రేను" జవాబు చెప్పాడు గోపాలం, గాలీ బేమంటాడో అని ఆత్రంగా చూస్తూను.

"అంటే?" అన్నాడు గాలీబు.

"ఒకరొకరి భావాలు కలిస్తే, వారివారి మతాలు ఏవయినా ఫరవాలేదు. నిజాని కది అంతర్వర్ణవివాహమే కాదు. ఏక వర్ణ మైనప్పటికీ పరస్పరవిరుద్ధమైన భావములు గలవారి వివాహమే అంతర్వర్ణవివాహ మంటేను...క్షమించాలి...యిది నాఅభిప్రాయం మాత్రమేసుమండీ!!" అన్నాడు గోపాలం. గాలీబు ఏమంటాడో అని గోపాలం ఆత్రంగా చూస్తున్నాడు. గాలీబు మనిషేమో ఏమీ మాట్లాడలేదు.

"పోతే ఒక్కవిషయం అడుగుతా, మీకు కోపంరాకుంటేను" అన్నాడు చివరకి గాలీబు. గోపాలానికి తొంద రెక్కువౌతోంది. ఏమీ సరిగ్గా బోధపడటంలేదు.

"తొందరగా అడగాలి...కోప మేమాత్రమూ లేదు. మీ భావం తెలుసుకుంటానికి నామన స్సెంత తొందరపడుతోందో తెలుసు నమకుంటా" అన్నాడు గోపాలం.

"మాజానీని మీకిచ్చి వివాహంచేయాలని నాఉద్దేశం, కోరిక, తమరనుకూడాను" అన్నాడు గాలీబు. ఆత్రంతో చూశాడు గోపాలం ముఖంలోకి. గోపాలం విస్మితుడయ్యాడు. తనచెవుల్నే తాను నమ్మలేకపోయాడు. ఆనందంతో ఉప్పొంగిపోయాడు. ముఖం చెమటబిందువులు మెరిచాయి. జేబురుమాలుతో తుడుచుకుంటూ పెద్దనిట్టూర్పు విడుస్తూ..."మీరు నిజంగా అంటున్నారా?" అన్నాడు గోపాలం. ఈ ప్రశ్నవల్ల గాలీబుఆదుర్దా తీరలేదు ఎక్కువైంది కూడాను.

"నిస్సందేహంగాను! ప్రమాణపూర్తిగా కూడాను!!" అన్నాడు గాలీబు.

"మీ అనుగ్రహానికి కృతజ్ఞుణ్ణి." అనిమాత్రం అన్నాడు గోపాలం జవాబుగా. ఈజవాబైనా గాలీబుకి సంపూర్ణంగా కనిపించలేదు. గోపాలాన్ని ప్రశ్నించలేకపోయాడు. మౌనంగా యిద్దరూ యింటి వైపు మళ్లారు. ఇల్లు చేరేదాకా ఒకళ్లతో ఒకళ్లు ఏమీ మాట్లాడుకోకపోయినా ఇద్దరిబుర్రలూ మాత్రం తీవ్రంగా పనిచేస్తున్నాయి.

గాలీబు యింతత్వరలో తనంతటతానే "మాజానీని పెళ్లి చేసుకోండి మీరు." అని అంటాడని గోపాలం కలలోకూడా అనుకోలేదు. తాను మనసారా ప్రేమించాడు ఆ అమ్మాయిని. అంత వరకు తనకి తెలుసు. ఆపిల్లతండ్రి "మాఅమ్మాయిని మీరు వివాహమాడ గోరిక" అని తనతో అన్నాడు. కాని సంఘం ఒప్పుకోదు తన పెండ్లికి. కాని సంఘాన్ని లెక్కచెయ్యడు గోపాలం. కాని తన తండ్రి అంగీకరిస్తాడా? అంగీకరించకపోయినా చేసుకుంటే తన్ను యింతవానినిగా చేసిన తండ్రికి ద్రోహంచేసినవా డవడూ? లేక తన హృదయాన్ని చంపుకుంటాడా? ఏమో ఒకవేళ తండ్రికూడా అంగీకరిస్తాడా?—ఇదే ఆలోచన గోపాలానికి దారిపొడుగూనూ.

"కుర్రాడు బుద్ధిమంతుడే. తెలివిగలవాడేకూడాను. తాను మనస్ఫూర్తిగానే అన్నాడు నాకూతుర్ని మీరు పెండ్లిచేసుకోమని. కాని సంఘం ఒప్పుకోవద్దూ? సంఘానికి ఎదురీత యీదాలి. తాను యీదుతాడు తన కూతురికోసం. అతనూ యీదొచ్చు! కాని వాళ్ల వాళ్లు, అతని తండ్రి ఒప్పుకోవద్దూ? బహుశః ఒప్పుకోడు. కాని నేనవ టంమాత్రం ఆనేశా. ఈసంగతి తెలిస్తే లోకు లేమనుకుంటారు? ఏమో? నేను నాకూతురికోసం సంఘాన్ని ఎదుర్కొనవలచినట్టే అతనితండ్రికూడా తనకొడుకుకోసం సంఘాన్ని ఎదుర్కోరాదూ? అలా పోతే చిక్కేలేదు! కాని అలా జరుగుతుందీ?" — గాలీబు బుర్రలో తిరిగే విషయా లివే ఆకాశ్నేపూను.

"ఒక్కొక్కప్పుడు సంఘంయొక్క కర్కశత్వం మనకి కనిపించదు." అన్నాడు గాలీబు గోపాలంతో యింటికి చేరినతర్వాత. "అప్పుడు నిజంగా సంఘంలో కర్కశత్వమనేదే లేదనుకుని వ్యవహరిస్తేమటుకు ప్రమాదమే సంభవిస్తుంది."

గాలీ బిలా ఎందుకంటున్నాడో గోపాలానికి తెలీలేదు. కాని సమాధానం ఏకో చెప్పాలికనక "కర్కశత్వం హృదయాలోతుల్లోనే గంభీరమైన ప్రేమవుంది. కాని ఆసంగతి 'కర్కశుని'కి తెలీదు." అన్నాడు.

"ఉన్నప్పటికీ అక్కరకొచ్చేది కాదనుకుంటా" అన్నాడు గాలీబు.

"ధర్మబద్ధమైన విషయాల్లోమాత్రం ఆప్రేమ సహాయపడుతుంది. కానప్పుడుమాత్రం ఆ 'కర్కశత్వం' విజృంభిస్తుంది. నిజానికి ప్రేమ తన హృదయంలోని దని కర్కశత్వానికి తెలిస్తే కర్కశత్వం అంతక్రూరంగా వుండదేమో!" అన్నాడు గోపాలం ఆదోరకంగా చూస్తూ.

"అటువంటి ప్రేమ ఎక్కడైనా బయటికొచ్చినా సంఘంలో వుండే మగవాళ్ళ కర్కశత్వమంతా కలిసి దానిని దారుణంగా హత్య చేస్తుంది" అన్నాడు కొంచెం బిగ్గరగా గాలిబ్.

"అసలా ప్రేమ ఎప్పటికీ ఎవరిచేతా హత్యచేయబడదు. ఎవరూ హత్యచేయలేరు కూడాను." అన్నాడు గంభీరంగాను గోపాలం.

పక్కగదిలో నుంచుని వింటూన్న మెహర్‌కి వీళ్ల సంభాషణ ఏమీ అర్థంకాలేదు. కాస్సేపు యిద్దరూకూడా మాట్లాడకపోవటం మూలాన మెహర్‌కి ఊపిరిబిగపట్టుకున్నట్టయింది.

"నా సౌఖ్యంకోసం నాతండ్రిమనస్సుకి క్షోభకలిగించలేను. నేను నాతండ్రిని ప్రేమిస్తున్నాను" అన్నాడు గోపాలం శాంతంగా.

"నేను కోరిందీ అదే! నాచిన్ని జానీ ఏ యితర ప్రాణాల్ని హింసించకూడదు..."అన్నాడు కొంచెం గంభీరంగా గాలిబ్.

"అటువంటి సందర్భంలో నాజానీని మీ కివ్వలేనుకూడాను" చివరిమాటలు గాలిబ్ అతికష్టంమీద, గద్గదంతో పలికాడు. గోపాలం అతని మొహంలోకి తీవ్రంగా చూశాడు. గాలిబ్ దృష్టి నిలపలేకపోయాడు. దృష్టి మరల్చి ఎదుటి గదికిటికీ తెరచాటునుంచి చూస్తున్న మెహర్‌కేసి చూశాడు. నగ్నంగా యిద్దరికళ్లూ మాట్లాడుకున్నాయి. మెహర్‌కేమీ అర్థంకాలేదు.

"కాని సంఘంకోసంకాదు నే ననేది" అన్నాడు గాలిబ్ రెండునిముషా లాగి.

"అవును... నేను నాతండ్రికోసం బలౌతా. కాని నాతండ్రి మాత్రం సంఘానికి తన ఆత్మని అమ్ముకోరాదు." అన్నాడు గోపాలం. మళ్లా ఎవరూ మాట్లాడలేదు. అనిశ్చితత భరించలేకపోయాడు గాలిబ్. పూర్వంమాదిరి సంభాషణ అంతకన్నాను. "రేపు సోమవారం కాబోలు. మీకు తీరికుండదనుకుంటా" అన్నాడు గాలిబ్ సంభాషణ మార్చటానికి.

"మరే! డ్యూటీ వున్నట్టుంది" అని లేచాడు గోపాలం. డ్రస్సువేసుకుంటానికి లోపలికెళ్లాడు గాలిబ్. మెహర్‌కి తెప్పరిల్లినట్టయింది. తొందరతొందరగా భర్త గదిలోకి పోయి

"అత నేమంటున్నాడు!... నాకేం అర్థంకాలేదు మీసంభాషణ. వాళ్లనాన్నేమన్నా అన్నాడా?" అంది ఆత్రంగా.

"ఏం అనలేదు" అన్నాడు గాలిబ్. అంటూనే వెళ్లిపోయాడు గోపాలంతో. మెహర్‌కి "ఏం అనలేదు" అనే జవాబువల్ల ఏమీ ఎక్కువ బోధపడలేదు యిదివరకుకంటె. గోపాలం, గాలిబ్ స్టేషనుకి వెళ్లిపోయారు.

8

అతనూ, తనతండ్రీ అపార్ట్మెంట్లో స్టేషను కెళుతుంటే చిన్న గది కిటికీలోంచి జానీ చూసింది. తనతండ్రి ముందు నడుస్తున్నాడు. వెనకాలే గోపాలం మెల్లిగా అనుసరిస్తున్నాడు. అతనిలో ఎంతే... మునుపటి ఆ ఆకర్షణ ఆ లేతనవ్వులో ఆనందంలో కనిపిం... లేదు జానీకి. అతను వెనక్కి తిరిగిచూశాడు. జానీ ఆముఖం అ... చూడలేకపోయింది. "జానీ నవ్వని ఆముఖం" అతనిలో ఎక్కు... నైంది. జానీకి భయంకూడా వేసింది. దీనంగా తలవంచుకొని పక్క తప్పుకుంది. తాను ప్రక్కకు తప్పుకున్న తర్వాత గోపాలం మొహంలో కలిగిన అమార్పు జానీ కెలా తెలుస్తుంది!

"సెలవండీ" అంటూ గోపాలం డ్యూటీకి వెళ్లిపోయాడు. అ... మనస్సు పరిపరివిధాల పోతోంది. సమయం దొరికినప్పుడు తండ్రితో తన అభిప్రాయం చెబుదా మనుకున్నాడు. ఇటు శేషయ్యగారు కొడుకు మనశ్శాంతిగా లేకుండటం, చికాకు, పరాకు విసుగు... తో కుదురుకుం దనుకున్నాడు. పైగా ఆపిల్లలు కొంచెం పెద్ద... ళ్లవటంచేత వాళ్ల తండ్రులు శేషయ్యగారిని తొందర పెడుతున్నా కూడాను. "ఎవరిపిల్లను చేసుకుంటాడో చెప్ప"మని.

ఆరోజు భోజనాల ముందర కదిలించాడు కొడుకుని "ఆ... తో అవుతుందయ్యా బి. యే. నీయిష్టం వచ్చినపిల్లని రేపు మాఘమా... లోనే చేసుకుంటే మేలుగావుండేట్టు కనిపిస్తోంది. పిల్లలంతా ... కొంచెం పెద్దవాళ్లే. పాపం, వాళ్ల తండ్రులు కూడా తొందరప... తున్నారు" అంటూను శేషయ్య. గోపాలం ఏమీ మాట్లాడలేదు. అంచేత శేషయ్యే "కట్నమన్నావా? ఎవరయినా సరే ౫ వే... మంటున్నారు. నీకూ యీడు రాకపోలేదు. ఆపిల్లల్ని చూశావు గనుక ఎవర్నో ఒకర్ని చెబితే వాళ్లప్రయత్నం... వుంటారు" అన్నాడు.

"క్షమించాలి... పెళ్లిచేసుకుంటాని కేమీ అభ్యంతరం లేదు కాని... మీ రనుకున్న సంబంధాలుమాత్రం కాదు." ... గోపాలం. శేషయ్య ఉలిక్కిపడ్డాడు. కొడుకుకేసి ... చూస్తూ "నీమాటేం అర్థంకావడంలేదు. "ఇంకా ఏపిల్లని ... కుందామని?" అన్నాడు.

"వాళ్ల పూర్వీకులు బ్రాహ్మలే. ఒకత్తె ఆపిల్ల. వేరే ఎవరూ లేరు. ఎంతలేదన్నా ౧౦ వేలకి తక్కువుండదు ఆస్తి. మనపక్క... స్టేషనుకూడాను వాళ్లుండేది..."అన్నాడు గోపాలం ఉత్సాహంగా. శేషయ్యకి కొంచెం ఆశ్చర్యంవేసింది.

"పూర్వీకులు బ్రాహ్మలైతే యిప్పుడుమాత్రం బ్రాహ్మ... కాదేమిటి? నాకేం బోధపడటంలేదు. వాళ్లింటి పేరేమిటి?.. అయితే నువ్వు తరుచూ వెళ్తుండే దక్కడికేనేమిటి?" అన్నా... శేషయ్య కొడుకుకేసి కొంచెం విసుగుదలతో చూస్తూ.

"అవును" అని మాత్రం సమాధానమిచ్చాడు గోపాలం. "కాన్పూరుప్రాంతంట పూర్వం. ౫ తరాలక్రిందట 'నామక' మహ... మ్మదీయమతం పుచ్చుకున్నారు స్త్రీ మానసంరక్షణార్థం."

శేషయ్యకి మతిపోయినట్టయింది. అతను ఒణికిపోయాడు. నోటంట మాటరాలేదు. పిచ్చిగా కొడుకుకేసి ఓమాటుచూసి వద్ది పక్కనే అక్కగారికేసి ఓమాటు చూశాడు. సూరమ్మకి ఏమీ బోధపడలేదు సరిగ్గా. కాని "ఏమిట్రా!" అని అడగలేకపోయింది. కొడుకిలాంటి మాటంటాడని శేషయ్య స్వప్నంలోకూడా అనుకోలేదు. పిడుగల్లే యిప్పు డిలా మాట్లాడుతూంటే శేషయ్యకి కేవలం మతిభ్రమణం కలిగింది. ఇంతవరకెన్నడూ కొడుకుని ఒక్కమాట కూడా అని ఎరగడు. ఇప్పుడూ ఏమీ అనలేకపోయాడు. కేవలం మనస్సులోనే క్షోభించిపోతున్నాడు.

"జాతే పాయిఖానాలపిల్లని చేసుకుంటా నన్నమాట?" అన్నాడు [illegible] లాగి శేషయ్య.

"...లోకంచేత అలా అనబడేవారి పిల్లను" అని సవరిస్తూ, "వాళ్లు నిజంగా మనమందరిలాగానే వుంటారు." అన్నాడు గోపాలం.

"అటువంటిసంబంధంవల్ల మన కొచ్చే కష్టాలు, నష్టాలు ఏమన్నా గుర్తించావా?" అన్నాడు శేషయ్య.

"అంతరాత్మ తప్పులేదని చెబితే లోకు లేమనుకున్నా మనం లెక్కచెయ్యనక్కరలేదు." అన్నాడు గోపాలం గంభీరంగానే.

"నా అంతరాత్మ ఒప్పుకోటంలేదు. నామాట పరిగణించే దేమన్నా వుందా?" అని ప్రశ్నించాడు శేషయ్య. గోపాలం జవాబు చెప్పలేకపోయాడు కాస్సేపటిదాకా. చివరికి

"ఒప్పుకోటంలేదూ మీ అంతరాత్మ?...సరే, జాతే చేసుకోను. అయితే దయచేసి మీ పుత్రుడి ఒక్క కోర్కె తీర్చాలి. నే నెప్పుడూ పెళ్లి చేసుకోను. క్షమించాలి. మీమాట కాదనటం యిదే ప్రథమం. తుదికూడాను." అన్నాడు గోపాలం. అని జవాబన లేచాడు విస్తరిముందర్నుంచి. శేషయ్యహృదయం తపించిపోయింది. తనకొడుకు కలకాలం కొడుకల్లే ఘోటకబ్రహ్మచారిగా వుంటాడు. ఆయనకళ్లు జలారించింది. లేకపోతే, వాడు తురకపిల్లని పెళ్లిచేసుకుంటాడు...తనమాట వినకపోయి తర్వాత కొడుకాతేనేం, ఎవరైతేనేం? ఎలాపోతే తనకేం? ఒక్కగా నొక్క కొడుకు కొరగాకుండాపోతే ఎలా?...పోనీ వాడిష్ట మొచ్చినట్టే చేద్దామంటే సమాజం వుందది. సంఘం తెబ్బలల్లే, ఘోరపిశాచమల్లే గొంతుపిస్తూ మీద పడటానికి కనిపెట్టుకూర్చుంది—శేషయ్యతల తిరిగింది. విస్తరి ముందర్నుంచి అర్ధాంతరంగానే లేచిపోయాడు. సూరమ్మ తెల్లబోయి చూస్తూంది, నోరు మెదపలేక.

* * * *

౬

గోపాలం గాలీబింటికి తరుచు రావటంలే దిప్పుడు. గాలీబు మాటకు స్నేహమేనా! ప్రతిరోజూ కనిపిస్తూ ఏవోకుశలప్రశ్నలు వేస్తూనే వుండేవాడు. గోపాలం జవాబూ చెపుతాడు. "తుని ఆదివారాల్లో ఎప్పుడన్నా వస్తూండండి" అనేవాడు గాలీబు. గోపాలం ఎప్పుడన్నా వెళ్తూండేవాడుకూడాను. కాని ఎప్పుడూ కూడా గోపాలాన్ని గాలీబు పెళ్లివిషయం అడిగేవాడు కాదు. గోపాలం చెప్పేవాడూ కాదు. గోపాలాని కెప్పుడూ జానీ కనిపించేదికాదు వాళ్లింటి కెళ్లినప్పుడైనా. నిజానికి అతడు జానీని చూట్టానికి ప్రయత్నించనూలేదు. ఇలాగే రోజులు గడిచిపోతున్నాయి. డిసెంబరు శెలవులుకూడా అయిపోయాయి. గోపాలం తన చదువువిషయమై ఏమాత్రం అశ్రద్ధ చెయ్యలేదు. అతనిలో ఏమాత్రం వ్యాకులంగాని, చింతగాని కనిపించేది కాదు. నిర్వికారంగా, నిశ్చింతగా వుండేవాడు. గాలీబుకుటుంబంవాళ్లు గోపాలంతో పరిచయంలేనప్పు డెలా వుండేవాళ్లో యిప్పుడూ అలాగే వున్నారు.

కొడుకునిర్వికారావస్థ శేషయ్య కేమాత్రం అర్థం కాలేదు. యౌవనసహజమైన కోర్కెలచేత తన నెదిరించలేక తను చెప్పిన సంబంధమే చేసుకుంటాడేమో అనుకున్నాడు శేషయ్య. అలా జరగలేదు. పోనీ, తురకపిల్లని ఒద్దనటంచేత కొడుకు దిగులుపడి మనోవ్యాధిచేత కృశించిపోతుంటే, కొడుకుమీది ప్రేమచేత 'తురక కోడలి' నొప్పుకోక తప్పదేమో అనుకున్నాడు కూడాను. అలాగూ జరగలేదు. "ఒకవేళ వాళ్లతో మీపిల్లనే చేసుకుంటాననిచెప్పి సమయం చూచుకొని, ఆపిల్లతో వెళ్లిపోతాడేమో" అనుకున్నాడు. కాని అలాగూ జరిగేటట్టు కనపడలేదు, తనకొడుకుస్వభావం శేషయ్యకి తెలుసుకనక. పైగా కొడుకు అలా నిర్వికారంగాను, ఏమీ జరగనట్టుగానూ వుండటం శేషయ్యకి ఆశ్చర్యం కలిగించింది. భయపడ్డాడుకూడాను. ఎలాగైతేనేం యీ విషయం కొడుకుతో ముచ్చటిద్దామనుకున్నాడు. శనివారమాటంచేత ఆరోజు గోపాలం బందర్లో లేడు. సాయంత్రం మామూలుగా పొలంమీదికి షికారెళ్లి తెలవెలుతురుండగానే యింటి కొచ్చేశాడు. అప్పుడే చైత్రమాసం ప్రవేశించింది కూడాను. ఆరుబైట పడకకుర్చీలో కూర్చుని, కూనిరాగాలు తీస్తున్నాడు గోపాలం. ప్రొద్దున్నే ఎప్పుడో వెళ్లి పొలాలపని చూచుకుని అప్పుడే యింటికి చేరాడు శేషయ్యకూడాను. సూరమ్మ "ప్రొద్దునెప్పుడో తిన్న మెతుకులు. వంటయింది మడికట్టుకోరా" అంది తమ్ముడితో. శేషయ్య స్నానంచేసి, "అబ్బాయికూడా వచ్చినట్టున్నాడు. ఇద్దరం కలిసే భోజనం చేస్తాం" అంటూ ముందు దొడ్లోకొచ్చాడు. కొడుకు తనని చూడలేదు. నిశ్చింతగా పడకకుర్చీలో కూనిరాగాలు తీస్తూంటే శేషయ్యహృదయంలో ఓవిధమైన ఆవేదన బయల్దేరింది. గోపాలంలో ఆసమయంలో శేషయ్య చదివింది కేవలం అమాయకత్వం. ఆవేదనంతా అణచుకొని, శేషయ్య గోపాలందగ్గిరి కెళ్లి పక్కనున్న పేముకుర్చీ కొడుకుకుర్చీకి దగ్గిరగా లాక్కొని, తడిగుడ్డతో మొహం తుడుచుకుంటూ "ఏంరా నాన్నా. అప్పుడేవచ్చా వివాళ? బందరెళ్లలేదటేం?" అన్నాడు. గోపాలం గిరుక్కున

మొక్కాలి తిరిగి గబుక్కున కుర్చీలోంచి లేచి "నేను చూడనేలేదు. తడి స్నానంగూడా చేశారూ అప్పుడేను. అబ్బ! ఒకటే తిరుగుడు, యిలా పడక్కుర్చీలో కూచోండి. భోజనం చెయ్యలేకపోయారూ" అన్నాడు అతి ఆదుర్దాగాను.

"ఫరవాలేదులే నాన్నా...కూర్చో అమ్మా. లేవకు. నే నిక్కడ కూచున్నాగా" అన్నాడు శేషయ్య.

"ఎంతఎంతేలండీ అప్పుడేనా? మీ మొహం ఎంతవాడిపోయిం దండీ? విధవపరీక్షలోటి, నేను తిరుగుదామన్నా. అట్టే తిరక్కండి. తెలుపులిద్దాగానే నేనన్నా చూస్తాను. ముందిలా పడక్కుర్చీలో కూర్చోండి..." అంటూ, గోపాలం తండ్రిని బలవంతంగా పడక్కుర్చీలో కూచో పెట్టి ఒక్క అంగలో యింట్లో కెళ్లి వట్టివేళ్ల విసనకర్రను, సుగంధపాల సర్బత్తు తీసుకొచ్చి "ముం దిది త్రాగండి. విశ్రాంతిగా వుంటుంది" అంటూ పేముకుర్చీ తండ్రి కింకా దగ్గిరిగా లాక్కొని విసరటం మొదలెట్టాడు తండ్రికి. గోపాలంచేసే ప్రతిపనీ శేషయ్యహృదయంలో అదుకుున్న ఆవేదనాతరంగాన్ని బయటికి నెట్టుతోంది. కొడుకుచేసే ఆదరానికి, చూపించే ప్రేమకి శేషయ్య కుమిలిపోతున్నాడు. తనకొడుకు, ఏకొడుకూ ఏతండ్రికీ చూపని ఆదరమూ, ప్రేమ చూపుతున్నాడు. తనో! ఏతండ్రీ ఏకొడుకుకీ చెయ్యనంత అపచారం చేస్తున్నాడు. తన కొడుకుని ఓసన్యాసిగా తయారుచేశాడు. తనే! తన కొడుకునే! తనకొడుకో? దానికి ప్రతిక్రియగా తనకు పూర్వంకంటేకూడా భక్తిశ్రద్ధలనూ, గౌరవాదరములనూ చూపుతున్నాడు. తనో ఘోర రాక్షసి. తన కొడుకో? అరాక్షసియొక్క కర్కశత్వాన్ని తెలుసుకుని కూడా దానినే పూజిస్తున్న ఓ అమాయిక తపస్వి. తానో క్రూర వ్యాఘ్రము. తన కొడుకో? వ్యాఘ్రంకోసం బలైపోతున్న ఓనిర్మల జీవి. తాను కేవలం పశువు. తన కొడుకు మానవుడు"

శేషయ్య కంపించిపోయాడు... "నాన్నా, విసరకోయి" అన్నాడు. అతని ఆవేదనాతరంగము తీవ్రవేగంతో నేత్రాలదగ్గిర కొచ్చి భంగమై, తుంపురులై, కన్నీళ్లయి ప్రవహించింది. గోపాలం కంగారై పోయాడు, అకారణంగా తండ్రిలా కన్నీళ్లు పెట్టుకున్నందుకు. గాభరాతో

"ఎందుకు నాన్నగారూ!... అలా ఎందుకు? నాకు భయమేస్తోంది. చెప్పరూ!...చెప్పండి...పూరు కోండి."

అంటూ పడక్కుర్చీపట్టెమీద కూర్చుని, తండ్రి మీదికి ఒరిగి ఓచెయ్యి తండ్రిభుజంమీద వేసి ఇంకో చేత్తో తండ్రికన్నీళ్లు ఒత్తుతూ తండ్రిమొహంలోకి చూశాడు. శేషయ్య మాట్లాడలేకపోయాడు.కన్నీళ్లాగ టంలేదు. తనమీదికి ఒరిగివున్న కొడుకుమెడ తన చేతుల్తో చుట్టేసి, కన్నీళ్లు యింకా కారుస్తూనే "యీ దురాత్ముడు కనక బతికాడు......యింకోళ్లైతే యీపాటికి చచ్చిపోదు, నీకుచేసిన అపచారానికి"

అన్నాడు శేషయ్య గద్గదికతో. గోపాలాని కర్థంకాలేదు మాటలు. అతనికళ్లుకూడా చెమ్మగిల్లినాయి కొద్దిగా. యువకహృదయ మవటంచేత కన్నీళ్లు క్రిందమాత్రం తండ్రిచేతులు తనమెడకి కాల్చిన ఉక్కుకడ్డీల్లే తగిలాయి.

"నువ్వు వివాహం చేసుకోకపోతే యీఘటం అన్నాడు శేషయ్య దుఃఖం దిగమ్రింగి కొంచెంగా.

"చేసుకుంటా...తప్పకుండా చేసుకుంటా... మీకింత యిదవాలా?" అంటూ గోపాలం తండ్రిమొహం సుష్ఠితో అద్దాడు. తండ్రియొక్క ఆస్థితి చూడలేకపోయాడు గోపాలం. చచ్చిపోతాడంటే భయమేసిందికూడాను. తన కిష్టంలేని పెళ్లి అయినా సరే చేసుకుందామనే అనుకున్నాడు తండ్రికోసం. తనని పెద్దచేసిన తండ్రిమాట జవదాటరాదనే ధర్మసూత్రం స్ఫు



"నువ్వు వివాహం చేసుకోకపోతే యీఘటం బ్రతకదు అన్నా...

...గా వరి వలా అంది. తండ్రిమీద వుండే గాఢ ప్రేమాతిశయం అలా పలికించింది. ఆ సమయంలో గోపాలంమనస్సులో కానీభాయ అయినా కనిపించలేదు.

'లేకపోతుంటా' అనేసరికి శేషయ్యప్రాణం లేచొచ్చింది. 'మరి అపిల్ల? పెళ్ళికాలేదా యింకాను.' అన్నాడు ఆత్రంగాను.

"అప్పుడే పెద్దదాన్నవల్లే వుంది"

"ఏపిల్ల ?" అన్నాడు గోపాలం ఆశ్చర్యపోతూ.

"మనపక్క స్టేషనే అన్నావు?......"అన్నాడు శేషయ్య.

గోపాలానికి సంతోషంకంటే ఆశ్చర్యం బహుళమైంది.

"ఆపిల్ల? ... ఒద్దన్నారు ... యిదివరకు ..." అన్నాడు గోపాలం.

"మళ్ళీ అప్పటిమాట ఎత్తి నన్ను ఏడిపించకు...చెప్పు అపిల్లకి పెళ్ళయిందా ?" అన్నాడు శేషయ్య తొందరపడుతూను.

"లేదు..." అన్నాడు గోపాలం, తండ్రికేసి నివ్వెరపోయి చూస్తూను. శేషయ్య సంతోషంతో కుర్చీలోంచి గబుక్కున లేచాడు..."తప్పే చేశానుకున్నా మహాత్ముని శ్చయానికి... నీకేం అభ్యంతరం లేదుగదా?...నన్నేం అనుకోకు యిహ. లేదు అని చెప్పు"...అన్నాడు శేషయ్య.

"లేదు" అన్నాడు గోపాలం సరిగ్గా చెప్పేదేం లేక.

శేషయ్యకళ్ళల్లో మెరిసే విప్పు డానందబాష్పాలు. అతని విప్పునేం కొడుకుని కౌగలించుకుంది సంతోషసూచనార్థం.

* * *

౯

"గాలిబుసాహెబుగా రిక్కడేగదండి వుండేది ?"

"చిత్తం...దయచేయండి యిలా కుర్చీలో."

"లోపలున్నారాండి?...తమ రెవరు ?"

"క్షమించాలి...నన్నే గాలిబంటారు...తమ రేవూరు ?"

శేషయ్య దిగ్భ్రమచెందాడు. గాలిబంటే నల్లగా, పొట్టిగా, లోతైనకళ్ళతో, మూరెడుగడ్డం పెంచుకుని చుట్టకాలుస్తూ వుంటాడని అతనియూహ. తీరాచూస్తే యితను. గోపాలం అయనమనస్సుకి జ్ఞాపకం వచ్చేసరికి శేషయ్యమెదడులో చిరుమందహాసం తాండవించింది.

"మీరే నన్ను క్షమించాలి...ఎదుటున్నవారినిగూడా తెలుసుకోలేకపోయినందుకు... మీరు మహమ్మదీయులని ఎవరూ అనుకోరనుకుంటా" అన్నాడు శేషయ్య.

"అ...అలాగే ... ఏవూరన్నారు తమది ?" అన్నాడు గాలిబు.

"యీపక్క స్టేషనే...తమతో మాట్లాడుదామని..."అన్నాడు శేషయ్య.

"నాతోనా?" అన్నాడు గాలిబు ఆశ్చర్యంగా, ఆ జంధ్యాలు, పిలకజుట్టుకేసి చూస్తూ.

"అలా అన్నారేం?...తమతోనే!!...మీకు వివాహం కావాల్సినవారుండిగదూ?" అన్నాడు శేషయ్య కొంచెంగా నవ్వుతూను.

'ఈప్రక్క స్టేషనే' అన్నప్పుడే కలిగిన అనుమానం గాలిబు కిప్పుడు కొంచెం దృఢపడ్డది గోపాలం తాలూకేమో నని. "అయినా ఆదెల్లా సందర్భమౌతుం" దని ఒకవేళ ఏజ్యోతిష్కుడో అయితే అత నవ్వువనుకుని, "జైతే మీరు జ్యోతిష్కు లనుకుంటా. నాకైనా అట్టే నమ్మకం లేకపోయినా జ్యోతిషమంటే సరదామాత్రం లేకపోలేదు" అన్నాడు గాలిబు.

"అబ్బే! కాదండీ!! మా అబ్బాయన్నాడు." అన్నాడు శేషయ్య. అతని ముసలిపెదిమెలమీద లేతినవ్వు చిందులాడింది.

"మీఅబ్బాయంటే...గోపాలంగారా?" అన్నాడు ఆత్రంతో గాలిబు.

"మరే?...మీకూ,మావాడికీ చాలాపరిచయమనీ...మీఅమ్మాయి వివాహవిషయం ఆని..." అన్నాడు శేషయ్య. గాలి బనుకుంది గోపాలం తనతండ్రితో ఆవిషయం చెప్పాడనీ, అంచేత కూతి తియ్యటానికిలా వచ్చాడనీ అతనితండ్రి. అంచేత దబ్బున కదిలించుకుండా మని "జైతే, తమరు నాతో ఏదో పనుందని సెలవిచ్చారు...అసలు విషయం వదిలి చాలా దూరం వచ్చినట్టున్నాం" అన్నాడు గాలిబు.

"లేదులెండి. వచ్చిన విషయమే మాట్లాడుతున్నాం...మీ అమ్మాయి యింకా పెళ్ళి కాలేదనీ...అదీ మావాడితో చెప్పారట" అన్నాడు శేషయ్య మళ్ళీని.

"ఆఁ... ఏదోలెండి ... స్నేహధర్మంలో, ఏదో లోకాభి రామాయణంగా మాట్లాడుకున్నాం లెండి...మీతో చెప్పాడేమిటి? అనవసరం...పాపం...ఏదో చెప్పాడు కామాల్సు..." అన్నాడు గాలిబు కొంచెం విసుగులతోను, చిరాకుతోను, గోపాలం ఎందుకు చెప్పాడా అనే కోపంతోకూడాను.

"మీకు విసుగు కల్గిస్తున్నా. క్షమించాలి....మీకు మీ అభిప్రాయం మార్చుకున్నట్టు కనిపిస్తోంది" అన్నాడు శేషయ్య. అతను కొంచెం కలవరపడ్డాడు.

"జైతే, మీరెందుకొచ్చారో నాకు బోధపడటంలేదు. ఏదో స్నేహంలో ఏమిటేమిటో మాట్లాడుకుంటాం. నిజాని కాయన మీతో చెప్పకూడదు. మీకు కష్టంగా వుండట్లే వుంది...క్షమించాలి... మీకు నాతో యింకేం పనిలేదనుకుంటా" అన్నాడు గాలిబు.

"వివరంగా చెప్తున్నా వినండి... మీరూ మేమూ వియ్యం పొందాలని పుట్టోం. మావాడికో మీ రిదివరకే అనివున్నారట. మీపిల్ల ఇంకా పెళ్ళికాలేదని మావా డన్నాడు. మీ అభిప్రాయం మారకపోతే శీఘ్రంలోనే వివాహం చేద్దామని అభిప్రాయం. నేనిలా చెప్తుంటే మీకు ఆశ్చర్యంగా వుండొచ్చు కావాలకం, అదీ మాత్రే. నా కొడుకుకోసం నేను సంఘాన్ని విడిచిపెట్ట దలచుకున్నా..." అన్నాడు శేషయ్య.

గాలిబు తెల్లబోయాడు, ఆశ్చర్య పడ్డాడు, నివ్వెరపొందాడు. ఇలా జరుగుతుందని అత డెప్పుడూ అనుకోలేదు. కాకపోతే తండ్రినీ వాళ్ళనీ విడిచేసి గోపాలం తనకూతుర్ని పెళ్ళిచేసుకుంటే చేసుకుంటా డనుకున్నాడు తప్పితే.

"ఇవాళ నిజంగా సుదినం...క్షమించాలి... మీ ఉద్దేశం మొదట్లో తెలుసుకోలేక మీమనస్సు కలవరపర చినందుకు" అన్నాడు గాలిబు.

పెళ్ళి సంభావణ పక్క గదిలోంచి వింటూన్న మెహర్ సంతోషంతో ఒక్కొగంతేసి గదిలో దుమాలు అల్లుకుంటున్న కూతురి ముంగురులు దిద్దింది. గాలిబు లోపలి కెళ్ళి జానీని తీసుకొచ్చి మామగారికి నమస్కారం చేయించాడు. కోడల్ని చూసుకుని శేషయ్య మురిసిపోయాడు. "సౌభాగ్యవతు!! దీర్ఘాయురస్తు!!!" అని దీవించాడు.

"నా ఆనందా న్నిలా వెలిబుచ్చాలో నాకే తెలీటం లేదు," అన్నాడు గాలిబు.

"వివాహం సత్వరం చెయ్యటం మూలంగానే" అన్నాడు శేషయ్య.

"అంతేకన్నానా? ముహూర్తనిశ్చయం మీ ఆచార ప్రకారమే కానివ్వండి" అన్నాడు గాలిబు.

"మా ఏమిటి?......మీ ఏమిటి?.........ఏ కార్యక్రమానికైనా బాగుంది. మీబంధువులకి ఆహ్వానాలు పంపండి వెంటనే" అన్నాడు శేషయ్య.

"మీరే బంధువులు..."అన్నాడు గాలిబు.

"ఔనే మాకూ మీరే......కూడా వివాహానికి రారు......"అన్నాడు శేషయ్య.

ఇద్దరూ కలిసి తిరుగుతూన్నప్పుడే శేషయ్య ఇంటికి వచ్చారు. గోపాలం గాలిబుకి నమస్కారం చేశాడు. సూరమ్మ విషయం తెలుసుకుని తెల్లబోయింది. కాని ఏమీ ప్రతిఘటించ లేదు.

వివాహం రాజమండ్రిలో జరిపార్చు, అన్నాటా లేమాత్రం లేకుండాను. జరిగింపట్లా జాతి మత విచక్షత లేకుండా అయినుకోవాలా రాత్రింబవళ్ళు లేదనకుండా వృత్తాన్నత్తుకి సంస్కరణామకూలురు కొంతమంది వివాహానికి వచ్చేగాని—బ్రాహ్మలకి సంభావన లియ్యలేదు.

ఆరోజు తనప్రక్కనే ప్రపంచంలో వుండే సౌందర్యవంతుల అందమంతా మూర్తీభవించిన అందపుటుప్పల్లే కూచున్న జానీని మాదుకొని గోపాలం పొందిన ఆధన్యత వర్ణనాతీతము, గోపాలం పొందిన 'ఆకృతి' లేమాత్రం తీసిపోకుండా జానీ పొందినది,

అల్లుడూ, కూతురూ తనకి నమస్కరించటానికి వచ్చినప్పుడు మెహర్ కేవలం ముసురాలై పోయింది. గాలిబు, శేషయ్యలు పురుషులవడం చేత వారి సంతోషాన్ని పొంగిపోకుండా మొహాల్లోనే నిలబెట్టుకున్నారు. సూరమ్మ పిల్లడి భార్యని చూసి మురిసిపోయింది.



"ఇవాళ నిజంగా సుదినం"

వాళ్లందరూ యిప్పుడు రాజమండ్రిలో కాపురం పెట్టారు. ఎవరికి పెద్దా మార్పులేదు. వేషా లంతకన్నాను. వాళ్లు ఏమతస్థులూ కారు. శాస్త్రీయ లంతకన్నా కారు. హిందూసంఘం, మహమ్మదీయసంఘం రెండింటి దృష్టిలోనూ వాళ్లు పతితులు, ధర్మదూరులు. సత్యమైన ధర్మదృష్టిలోమాత్రం వాళ్లు పరమపూజ్యులు. వాళ్లు హిందువులూ కారు, మహమ్మదీయులూ కారు—భారతీయులు.

౧౦

"నీమీద నా కోపం వస్తుందికూడాను ఒకొక్కప్పుడు"

"మీమీదమాత్రం రాదేం నాకు?"

"నే నేంచేశా?"

"నేనుమాత్ర మేం చేశానమ్మా?"

"ఏంచేశావా? చెప్పనా? ఒకటి. అసలు నువ్వెందు కంతం దంగా వుండాలి?"

"అబ్బ! ...ఏంగడుసుతనమండీ? మీరుమాత్రం...?"

"నేనుగూడా నా?...నీమూలానేగదా మరి యింత..."

"ఏంఅమ్మా? నామూలా నేం కష్టపడ్డారు?"

"కష్టపడటంకాదు!! ఇంతసౌఖ్యం పొందటం..."

"పోతే నామీద కోపమెందుకు?"

"చెప్పనియ్య మరి...అదుగో అడ్డువస్తాం టేనే?..."

"ఆఁ...అదిగాదు నన్ను చెప్పనియ్యండి...మీమీద నాకు కోపమెందుకో?"

"ఊఁ...సరే...చెప్పు...దగ్గిరికొస్తేకాని వడవదేమిటి?"

"ఎందుకంటే?...చెప్పనా?...ఆరోజు...గుర్తుందా? మీరు మొట్టమొదటగా మాయింటి కొచ్చారు?...ఏం?"

"ఊఁ...లేకేం?...అప్పు డేంచేశా?..."

"అబ్బదొంగ! ...చెప్తా నుండండీ...నాతిదగ్గిర కాళ్లు కూడా కడుక్కున్నారు..."

"కడుక్కుంటే?..."

"ఉండండి...కడుక్కుని రాక,...నేను పెంచుకున్న ఆ మొక్కలకేసి ఎందుకూ అలా చూడటం?...నవ్వుతారేం?..."

"అబ్బ...చాలా తప్పుచేశా...గొప్ప నేరమే..."

"పోనీ...మాస్తే చూశారు... గులాబిపువ్వు కొయ్యడ మెందుకు ఎవర్నీ అడక్కుండాను?..."

"కోస్తే తప్పా? నువ్వు కనిపించకపోయావ్: అమ్మగార్నైనా మొక్కపువ్వు యిలా కోసుకుంటా నని అడిగేవాణ్ని..."

"అబ్బ!...అదే మీదగ్గిరుంది... పోనియ్యండయ్యా కోస్తే కోశారనుకోండి...కోసి ఏంచేశారు మీరే చెప్పండి?...ఆనవ్వు చూడండి...తురిచిపోయినట్టు?...నేను చూళ్లేదనుకున్నారేం?"

"ఏంచేశానూ పువ్వుకోసి?...ఆఁ, గుర్తొచ్చింది...చెప్పనా? ఏంచేశానో?..."

"అలా నుంచుని చెప్పరాదేమిటి? దగ్గిర కెందుకు?..."

"సరిగ్గా చెప్పాలా ఒద్దా? ఆపువ్వు యిందాక చెప్పినట్టుగా యిలా..."

"అబ్బ! చేతులాడకపోతే చెప్పలేరు కామాల్ను..."

"ఇలా...కోసి...ఇ'గో యిలా పట్టుకుని, దాని రేకులమీద...చెప్పనియ్య...అలా నొక్కి అదుక్కు. దానిరేకులమీద...యిల్లా ...తెలిసిందా?......ఇలాగ... తెలిసిందా అమ్మా?..."

"మరీ మోటసరసమండీ?...అందుకే నా కోపం"

"కాని ఆపువ్వు యిలా తుడుచుకోలేదు..."



"సెహెరా సంతోషంతో ఒక్కొక్కంతేసి గదిలో దూరాలు......"